# యుద్ధభూమి.

## ద్వితీయాంకము

### కృష్ణార్జునుల ప్రవేశం

కృష్ణ:—(అర్జునునిచేయిపట్టుకొని) ఏమిటి ఫల్గునా! కురుసైన్యంబులను జూచి ఆశ్చర్యపడుతున్నట్లున్నావు.

అదిగో! నీపకనైన యమ్ములకు సై
న్యాధ్యక్షునిం జేరి య
ల్లదిగో వెన్నను జూపి, గోప్పలకళా
హస్తాలపై కత్తి, పెళ
రొందితో కౌరవసేన మొత్తుకొని, స
న్నుంజూపి, యీ క్రీడితో
కదనంబున్ పోసరింపలేము నుపల్
కన్పట్టవే పార్థివా!

అర్జు:—బావా! వాసుదేవా! నీసమరప్రోత్సాహము శ్లాఘనీయమైన గాని యింతకుముందు నీవువచించినట్లుగా కౌరవులు బెదరుపోతులుగారు. ప్రస్తుతం విశ్రాంతికోసం మనమాదిరి ఆకౌరవయోధులుగూడా తచ్చమూపతితోబాటు యుద్ధశిబిరమునకు పోచుండిరి.

భారతభూమిపై పిరికి
వారెవరింక జనింపలేదు; త
త్కౌరవనాథుడంత
తలకాయ మతేమియు లేనివాడుగా

మా బంగారుకొండవు. లేత కసుగాయవైన నిను కుటిలరాజనీతి పరాక్రమ వీరకర్ణార దుష్ట దురహంకారపూరితులైన యీ శత్రువులమీఁదకు తరిమి, మేమందఱము మానసముద్రాలంకారులమై నిత్యభత్యపరిమాణపారాయణులమై యీ శిబిరాలలో పడియుండఁగలమా పిచ్చితండ్రీ! (దగ్గఱకు తీసుకొని)

నా నగుమోముల య్యా! విను నా రతనాల వరాల తండ్రి! నీ
లేనును మేను కంద పడలేనటువంటి దదేమి బాధయో
గాని జనించి మా యెడఁద గాయములౌను; మఱెవ్వడైన తం
డ్రీ! నిను కొంచెపుంక గదియించుచు మోదిన మేము నిల్తుమా?

అభి:—తండ్రీ! ధర్మజా! నీకు భయమేమాత్రము వలదు. ఈ విజయకుమారుఁడు వీరాభిమన్యుఁడుగాని భీరుఁడుగాఁడు.

చిన్నదిరయైన నీ కొదమసింగపుపిల్ల మదేభకోటిపై
నెన్నగ దూకుఁగాని, చిఱుతెమ్మెరగుంపులు పర్వులెత్తు కా
ర్జొన్నపొలంబుపైన పడఁజొచ్చెడి యీ చెడుగొడ్లవోలె గ
డ్డెన్నఁడు మేయఁబోదు భయమేటికి విన్నపము నన్ను ధర్మజా!

దుష్టదుర్వాంకార భూయిష్ఠులైన దుర్మద దురాశాపిశాచ నిశాచరకోటి దుర్మోహబద్ధులైన యీ నీచమర్యోధనాదుల జయసంప్రాప్తికోసము-

ఆహవమందట పద్మ
వ్యూహంబీ గురుఁడు పన్ని యున్నాఁడట! ఈ
వ్యూహము భేదించెడి స
న్నాహము చేయఁగలేరు నాకంటె రొరుల్.

[వార్తాహరుఁడు ప్రవేశం]

వార్తా:—ధర్మరాజా! నమస్కారములు.

